
# రాజీ

శర్మ జి. ఎస్.

శర్మ జి.ఎస్.
శ్రీ శృంగేరి శ్రీ విరూపాక్ష శ్రీ పీఠం
శ్రీ సదనం
4/2, అరండల్‌పేట,
గుంటూరు- 2

పెళ్ళికూతురికంటే వెనుక పుట్టినా, ముందుగానే పెళ్ళిచేసుకొని ఓ బిడ్డకు తల్లి అయింది విజయ.

వయసులో చిన్నదైనా, ఆ ఇంటికోడలుగా అడుగుపెట్టడంలో ఆ నూతన దంపతుల తొలిరాత్రి కార్యక్రమ సన్నాహాలను సరోజకు పురమాయించారు ఆ వృద్ధ దంపతులు.



నోటికందించి 'రాజీ' అంటూ దగ్గరికి తీసుకున్నాడు.

అదే ఆ వధువుకు తొలి కౌగిలింత, పులకింత. అందుకే ఆ ఆనందానికి అవధుల్లేవు.

"రాజీ, యాభయ్యవ పడిలో పడిన నా వయసుని నీ అందాలు వెలికితీస్తున్నాయి. ఉరకలు వేస్తున్న వయసు, మనసు గుటకలతో సరిపెట్టుకోలేక పోతోంది. మందులు వాడుతూ వయసు తడాఖా చూపుతా మనసుకి" అంటూ మాత్రలు మింగాడు పెళ్ళికొడుకు.

ఆ సమయంలో ఆనందాన్ని అందివ్వటమే ప్రధానం కనుక అంతగా పట్టించుకోలేదు రాజ్యలక్ష్మి.

పెళ్ళికొడుకు పరమేశం పరమ ఆవేశంతో పరుగులు తీస్తున్నా, గమ్యాన్ని చేరుకోలేకపోతున్నాడు. ఫలితాన్ని అందుకోలేకపోయాడు. గురకలతో నిద్రాదేవిని ఆశ్రయించాడు.

రాజ్యలక్ష్మి మేలుకొనే ఉంది. ఎప్పటికోగానీ నిద్రపోలేక పోయింది.

తెల్లవారిందే తడవుగా సరోజ, విజయలు హడావుడిగా తలుపుతట్టటంతో పరమేశం లేచి, రాజ్యలక్ష్మి నిద్రపోతుండటం గమనించి తలుపుల గడియ తీయటానికి రెండడుగులు ముందుకు వేశాడు.

మరల మూడడుగులు వెనుక్కివేసి రాజ్యలక్ష్మి చీరనీ, జుట్టుని చిందరవందరచేసి, తలుపులు తీసి బయటకు నడిచాడు.

అలా వెళ్తోన్న బావగారిని చూసి విజయ "ఏమండోయ్ బావగారు త్వరగా కాలకృత్యాలు ముగించుకొని రండి. కాఫీ, ఫలహారం సేవించి మరల తలుపులు మూసుకొందురు' అనగానే పరమేశం పరవశం చెందినంతగా ఫీలయి బయటకు వెళ్ళిపోయాడు.

'వదినా ఎంత తెల్లవార్లు మేలుకొంటే మాత్రం పొద్దెక్కేవరకు పడుకోకూడదమ్మా. ఉదయాన్నే లేచి అన్నయ్యగారికి అవసరమైనవన్నీ అందించీ అలసినా నిద్రపోకూడదు. కొత్తకదా! మరో మూడురోజుల తర్వాతగాని ఈ అలసట అలవాటుగా మారదు. లే వదినా!" అంటూంటే సిగ్గు తో బయటకు నడిచింది రాజ్యలక్ష్మి.

రెండవ రోజు మొదటిరోజులా గడిచింది. రాజ్యలక్ష్మికి మనసు కలత చెంది వేకువ ఝామున కునుకు తీసింది.

మూడవరోజు మొదటి, రెండవ రోజులకంటే ఘోరంగా గడిచింది.

తీవ్రమైన అసంతృప్తికి లోనయింది రాజ్యలక్ష్మి. గుఱ్ఱు తీస్తున్న భర్తని చూసి తనని మరోమారు అద్దంలో చూసుకుంది.

గత ఇరవై అయిదేళ్ళుగా ఈ అందాలు అభివృద్ధి అవుతూ, నేడు అడవిగాచిన వెన్నెలలా మిగిలిపోయాయి.

నేటికి తనకి ముప్పై ఎనిమిది సంవత్సరాలు దాటాయి. ఈ వయసుకి తన స్నేహితురాళ్ళు ఒక్కొక్కరు. ఇద్దరు. ముగ్గురు పిల్లల్నికని జీవితంలో సగభాగం ఆనందాన్ని చవిచూసిన వాళ్ళే.

తను ఇంకా జీవితమనే సంసార పాఠశాలలో భర్త అనే సహాధ్యాయితో ఓనమాలు దిద్దటం ప్రారంభించింది.

సహాధ్యాయి అనుభవజ్ఞుడైనందున ముందుకు సాగింది. ఈ సంసారపాఠశాలకు సహాధ్యాయే ఉపాధ్యా యునిగా భావించాలని గ్రహించింది.

అనుభవజ్ఞుని అను భవం అడుగున పడి ప్రతిరోజూ ఏదో ఒక మిషతో క్లాసును లాస్ చేస్తున్నాడు.

నేర్చుకోవాలని తనెంత ఉత్సాహాన్ని చూపుతున్నా, అతని నిరుత్సాహాన్ని తనలో నింపేప్రయత్నం చేస్తున్నాడు.

ఇంక తనకు అక్షరాలెలా వస్తాయి? అక్షరాలు వస్తేనేగదా పదాలు నేర్చుకోగలిగేది. పదాలు కూర్చితేగదా వాక్యనిర్మాణం చేయగలిగేది. వాక్యనిర్మాణం చేయగలిగితేనే గదా కథనర్థం చేసుకొనేది. కథ నర్థం చేసుకొంటేగదా అక్షరాలు నేర్చుకున్నందుకు సార్థకత లభించేది.

తను ఎప్పటికి ఈ స్థాయికి ఎదగగలదు? అసలు తనకా అవకాశం లభిస్తుందా? ఏమిటీ జీవితం? ఎందుకీ జీవితం? తను పెద్ద కూతురుగా ముందు పుట్టి, చిన్నకూతురిగా పెళ్ళిచివర చేసుకొన్నది. 'ఎవరి వలన? అని మథన పడ్తూంటే:

మనసు మాత్రం నిజాయితీగా 'నాన్నగారు. నాన్నగారు' అని సమాధానమిచ్చింది. అలా అలా ఆలోచనలలో పడిపోయింది రాజ్యలక్ష్మి.


నాన్నగారికి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు మంచి రాబడి. హోదా. అందర్లాగే తనను ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారు.

వయసుతోపాటు సంబంధాలు వచ్చాయి. అమలాపురం వాస్తవ్యులు అడుసుమిల్లి ఆనందరావుగారి అబ్బాయి అమరేశ్వరరావుకి తను నచ్చింది. ఈడులో ధీటుగా ఉన్నాడు. జోడులో తనకంటే అరంగుళం తక్కువ కావటంతో అక్కడితో ఆగిపోయింది. మరొకటి మండపేట మాధవయ్యగారి కుమారుడు మల్లేశ్వరరావుకి తను నచ్చింది. అన్నింటా సమవుజ్జీ అయి కూడా కలరులో ఫేడ్ అయిపోవటంతో నాన్నగారు ససేమిరా ఒప్పుకోలేదు.

'కాకి ముక్కుకు దొండపండులా. ఇన్నాళ్ళు పెంచి పెద్ద దాన్ని చేసి. ఇంతగారాబంగా చూసుకొని. ఇప్పుడు ఇలాంటి వాడికిచ్చి చేయటం దుర్లభం. నా తల్లికి బంగారం లాంటి సంబంధం చూసి చేస్తాను' అనటంతో తనలో తనకు తెలియకుండా. తన ప్రమేయం ఏమాత్రం లేకుండానే విపరీతమైన ఆశలకి. కలలకి పునాది రాళ్ళు వేయటం జరిగింది. ఆ ఆశల పల్లకిలో. ఆ కలల అలలలో మరికొన్ని కూడా సంబంధాలు అలా అలా దొర్లిపోయాయి.

తమ వీధిలోనే ఉంటున్న పోరుమామిళ్ళ రంగారావు గారి అబ్బాయి శంకరరావు బాగా చిరపరిచితుడే. ఈడూ, జోడూ సరిపోయింది. ఆస్తి, అంతస్తు సరిపోయింది. ప్రభుత్వ ఉద్యోగం లేకపోవటంతో నాన్నగారికి నచ్చలేదు.

ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు నీటి బుడగల లాంటివి. ఏ సెకనులోనైనా కనుమరుగై పోయే ప్రమాదమున్నది. ఆస్తి ఈ రోజు ఉంటుంది. రేపు పోతుంది. అదే ప్రభుత్వ ఉద్యోగమైతే ఏది ఎలా ఉన్నా చేసినంతకాలం



ఎమ్.ఐ. కిషన్, 12-10-586/10/12, సీతాఫల్‌మండి, సికింద్రాబాదు.

జీవితానికి జీతం గ్యారెంటీ. రిటైరైన తర్వాత ఏ టెన్షనూ పడకుండా ఆ వచ్చే పెన్షన్‌తో హాయిగా గడపచ్చు. గవర్నమెంటు ఉద్యోగస్థుడినే చూసిచేస్తానన్నారు. తన వయసు రజతోత్సవం జరుపుకుని అప్పటికి ఆరుమాసాలైంది. నాన్నగారి మాటలు తనకూ నిజమేననిపించాయి.

ఆ తర్వాత అన్ని లక్షణాలుగల గవర్నమెంట్ ఉద్యోగస్థుడిని చూడలేక పోయారు. ఈ నడుమ చెల్లెలు రజని ప్రేమలోపడడం అతని తల్లి తండ్రులు నాన్నగారి ప్రాణస్నేహితులు కావటంతో ఏ ఆటంకమూ లేకుండా చెల్లెలి పెళ్ళి జరిగిపోయింది.

నాన్నగారు రిటైరైనా తన పెళ్ళి విషయంలో ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ సరికి తన వయసు స్టేట్ గవర్నమెంట్ జాబ్ లిమిట్ చేరుకొన్నది. పెళ్ళి అవుతుందన్న నమ్మకం నన్నగిల్లుతున్నది తనలో. అమ్మ ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉండటంతో "ఏమండీ ఎన్నాళ్ళిలా కన్నపిల్లను కన్నెపిల్లగా చూస్తాం? వయసుకూడా మించిపోతున్నది. గవర్నమెంటు ఉద్యోగస్థుడు కాకుంటే ప్రైవేటు ఉద్యోగస్థుణ్ణి. అదీ కాకుంటే ఎవరో ఒకర్కిచ్చి చేయండి' అన్న అమ్మ మాటలకు బదులుగా నాన్నగారు 'రేపో, మాపో మంచిసంబంధం దొరుకుతుంది. దేశం ఇంకా గొడ్డుపోలేదే. దాని జీవితం బాగుండాలనే కదా! ఇన్నాళ్ళూ, ఇన్నేళ్ళూ ఆగింది. ఇపుడు తొందరపడితే ఎలా?' అన్నారు.

మరో మూడు సంవత్సరాలు మునుపటిలాగే గడిచాయి. కాలంలో మార్పు మినహా జీవనగమనంలో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. ఆనాడు అమ్మ అన్న మాటలు తన చెవిలో మార్మోగుతూ మనసుని కదిపేశాయి

"నాన్నగారూ ఇంక ఆలస్యం చేయకండి. రెండోపెళ్ళి అతనైనా ఫరవాలేదు. అమ్మ ముచ్చట తీర్చండి" అంది తను. "చూడు తల్లీ, మంచి సంబంధం కొరకే ఇన్నేళ్ళూ ఆగాము. ఏదీ కుదరలేదు. ఈ రోజు ఇలాంటి పరిస్థితి వస్తుందనుకోలేదమ్మా" అన్నారు కన్నీళ్ళు పెట్టుకుంటూ...

"ఫరవాలేదండి. మీరూ పెద్దవారైపోయారు. అమ్మ ఆరోగ్యం సజావుగా లేదు. సందేహించకండి. వెంటనే ఎవరో ఒకరిని చూడండి." అని తనుబలవంతం చేయటంతో తన కన్యత్వపు జీవితానికి ఈ యాభయ్యవ వడిలోపడనున్న భర్తతో తెరపడింది.

అందరి జీవితాల్లో తొలిరాత్రులు మధురానుభూతులతో తెలవారతాయి. నా జీవితంలో మాత్రం తొలిచేరాత్రులుగా తెలవారాయి.

భార్యాభర్తల సంబంధం అతి పవిత్రమైనదనీ, భర్త అనే తోడుతో భార్యనీడలా అనుసరించాలని, ఇంకా భర్త అనే చెట్టునీడలో భార్యసేద తీర్చుకుంటుందనీ మనపెద్దలు అంటుంటారు.

సకాలంలో జరిగే పెళ్ళిళ్ళకు మాత్రమే అవి వర్తిస్తాయినీ, ఈ కాలంలో జరిగే పెళ్ళిళ్ళకు అవి వక్రిస్తాయని తను అనుభవపూర్వకంగా తెలుసుకుంది. వాస్తవంలో వయసులో, శారీరకంగా పెద్దవారు కావటం చేత ఆయనకు తను తోడు అయింది, తన వయసూ, ఆనందాలు ఆయన నీడలో కనుమరుగయ్యాయి. అందరూ మేల్కొన్న సమయంలో తను నిద్రపోయింది. నిద్రపోతున్న సమయంలో మేల్కొంది. తెల్లవారబోతోంది. నిద్రపోవాలి అనుకొంటూ భర్త ప్రక్కనే పడుకొంది.

సరోజ వచ్చి "వదినా! లే వదినా! అంటూ భుజం మీద చేయి వేసి తనవైపుకు లాగింది పక్కకు తిరిగి పడుకున్న రాజ్యలక్ష్మిని.

బదులు రాలేదు. ప్రశాంతంగా నిద్రపోతున్నట్లుంది. మరల కుదిపింది.

లేవకపోయేసరికి "విజయా! వదిన లేవటం లేదు. ఒళ్ళు చల్లగా ఉంది." అంటూ అరచేతిని తీసుకొని మర్దన చేయాలని గుప్పెటను గట్టిగా లాగింది. ఓ కాగితపు ముక్క బయటపడింది.

కంగారుగా తీసుకొని "విజయా మామయ్య గారిని పిలుచుకురా" అంటూ బట్టలను సరి చేసింది.

"ఏమిటమ్మా? ఏమైందమ్మా?" అంటూ తండ్రి కామేశ్వరరావు హడావుడిగా వచ్చి కాగితం అందుకొని చదవనారంభించాడు.

నాన్నగార్కి, అమ్మకి,

నమస్కారాలు. ఆ రోజున రెండోపెళ్ళి అతనైనా పరవాలేదు అనుకొన్నాను. ప్రయోజనంలేక పోయింది. ఈ ఆలోచనే ఇరవై ఏళ్ళ వయసులోనే చేసివుంటే, ఈనాడు ఈ స్థితి వచ్చేది కాదు. ఈడూ జోడూ, ఆస్తి - అంతస్థు, గవర్నమెంటు ఉద్యోగం, ఎత్తూ, రంగూ లాంటివి ఏవేవో చూసుకుంటూ మనందరం ఇంతదాకా వచ్చాం. అన్నీ ఒక్కచోట చేరవని మనం తెలుసుకోలేక పోయాం. ప్రతిచోటా ఒకటో, రెండో లోపాలుంటూనే ఉంటాయి. ఆ లోపాల్ని చూసీచూడనట్లుగా పోవాలి. గట్టిగా పట్టుకు కూర్చుంటే నష్టపోవలసిందే. అదే జరిగిందిప్పుడు నా జీవితంలో.

శంకరరావు అనే కుర్రవాడిని చూసి ప్రైవేటు ఉద్యోగమని అంగీకరించ లేకపోయారు. అతను పెళ్ళి చేసుకొని గవర్నమెంట్ ఉద్యోగిగా మారి, పిల్లాపాపలతో నేడు హాయిగా జీవిస్తున్నాడు.

ఆనందమయమైన జీవనానికి ప్రభుత్వ ఉద్యోగమే అవసరంలేదు. సరైన వయసు కావాలి. అది గ్రహించలేకపోయారు. వయసులో పొందే ఆనందం ఈనాడు పొందలేను.


ఆ వయసులో పెళ్ళిచేసుకొంటే రెండు జడలు వేసుకొని, హాయిగా లంగా ఓణీతో అలా అలా భర్తతో షికారు వెళ్ళివస్తుంటే పొందే ఆనందమే వేరు.

అన్నట్లు మా శ్రీవారు ప్రభుత్వోద్యోగులే అయినా పొందగలనా? పొందలేదు. వయసుదాటి పోయిందికదా!

ప్రతి మనిషి జీవితంలో రాజీపడక తప్పదు. ఆ రాజీ ఏ సమయంలో అవసరమో తెలుసుకొని అప్పుడే అమలు జరిపితే అందరి జీవితాలు ఆనందమయమవుతాయి. లేకుంటే తనకూ, తనవారికీ కూడా భరించలేని నష్టం వాటిల్లుతుంది.

మీ
రాజ్యలక్ష్మి

ఉత్తరం చదివిన కామేశ్వరరావు నోట మాటరాలేదు.




టి. జయదేవ్, శ్రీ ఇంజనీరింగ్ వర్క్స్, 13-26, బిహెచ్ఇఎల్ యాన్సిలరీ, అశోకనగర్, హైదరాబాదు - 32.